జడ్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్

మెదక్ పరేడ్ గ్రౌండ్‌లో వైద్యఆరోగ్యశాఖ అధికారులు

మెదక్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాలో విద్యార్థుల విన్యాసం



గణతంత్ర సంబరం

మెదక్ జిల్లావ్యాప్తంగా శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్పీ కార్యాలయంలో జడ్పీ సీఈవో శైలేశ్, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జాతీ య జెండాను ఆవిష్కరించారు. డీటీవో రిచర్డ్స్ డీఎఫ్‌వో రవికుమార్, మత్స్యశాఖాధికారి నర్సింహారావు, ఇతర శాఖల అధికారులు తమతమ కార్యాలయాల ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పాపన్నపేటలోని ఏడుపాయల వనదుర్గా భవానీమాతను ముప్పనెల జెండా రంగులో ప్రత్యేకం గా అలంకరించారు. నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి అనిత జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిం చారు. గ్రామాల్లో యువజన, ప్రజా సంఘాల నాయ కులు, ప్రజాప్రతి నిధులు జాతీయజెండాను ఆవిష్క రించారు.

- మెదక్ జిల్లా నెట్‌వర్క్, జనవరి 26

నర్సాపూర్ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ఎస్పీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి

మెదక్ పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

మెదక్ మున్సిపాలిటీ : జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కమిషనర్ జానకీరామ్‌సాగర్

చేగుంటలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న తహసీల్దార్ గియానిస్సాబేగం, ఎంపీపీ, జడ్పీటీసీ

మెదక్ మున్సిపాలిటీ : జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

నర్సాపూర్ : జాతీయజెండాను ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నిజాంపేట : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి

మనోహరాబాద్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి

నర్సాపూర్ : పెద్దచింతకుంటలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ శివకుమార్

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్యారారంలో రాంరెడ్డిని పరామర్శిస్తున్న అందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రేగోడ్, జనవరి 26 : మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల చికిత్స తీసుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ శుక్రవారం ప్యారారం గ్రామానికి వచ్చి, రాంరెడ్డిని పరామర్శించారు. తాను అండగా ఉంటానని అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, నారాయణ, పైతర సాయికిరణ్, కాశీనాథ్‌స్వామి, వీరారెడ్డి, విజయ్‌కుమార్, లక్ష్మీకాంత్, వినోద్‌కుమార్, నర్సింగ్‌రావు, మారుతిరావు, గురునాథ్‌రెడ్డి, నాగయ్యస్వామి, సంగారెడ్డి, సంతోష్, రఘునాథ్, రజినీకాంత్, సర్పంచ్‌లు పూలమ్మ కిష్టయ్య, సిద్ధారెడ్డి, తుకారాంనాయక్, విద్యాకమిటీ చైర్మన్ భూమయ్య ఉన్నారు.

సేవకులకు సలామ్..

పోలీసులకు సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఎస్పీ కార్యాలయలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ బాలస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ఎస్పీ బాలస్వామి పోలీసులు అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ బాలస్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అధికారులు, పోలీసులు

కంప్యూటర్ అందజేత

జగిర్యాల పాఠశాలకు కంప్యూటర్ అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

రేగోడ్, జనవరి 26 : జడ్పీటీసీ యాదగిరి కృషితో మండలం లోని జగిర్యాల ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్‌టాప్, కలర్ ప్రింటర్, మైక్రో స్కోప్, సైన్స్ పరికరాలు మంజూరైనట్లు సర్పంచ్ నర్సింహులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌కు కంప్యూటర్, సైన్స్ సామగ్రిని సర్పంచ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూమయ్య, మాజీ సర్పంచ్ రాములు, వార్డు సభ్యుడు నర్సింహాగౌడ్, స్థానిక నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 26 : మెదక్ పట్టణంలో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ జావేద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నట్లు, ఫలితంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ సిబ్బందికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

గ్రాడ్యుయేట్ ఇంజినీర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అమరేశ్వర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 26 : పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం గ్రాడ్యుయేట్ ఇంజినీర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అమరేశ్వర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా పవన్‌కుమార్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా అఖిల, కోశాధికారిగా ప్రదీప్ ఎన్నికయ్యారు.

ఉన్నతచదువులకు ఆర్థికసాయం

శివ్వంపేట, జనవరి 26 : మండలంలోనని కొత్తపేట గ్రామానికి చెందిన సారవరలక్ష్మి కుమారుడు నరేందర్‌గౌడ్ ఉన్నతచదువులకు జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అందజేసిన రూ. 10వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఎంపీపీ హరికృష్ణ, సర్పంచ్ సాన్వీర మాకాంత్‌రెడ్డి, నాయకులు మన్సూర్, చంద్రాగౌడ్, రమణాగౌడ్, వెంకట్‌రెడ్డి, యాదాగౌడ్, స్వామి, నవీన్ ఉన్నారు.

ఆశ్రమాల ఏర్పాటుతో ఆధ్యాత్మిక చింతన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, జనవరి 26 : ఆశ్రమాల ఏర్పాటుతో ఆధ్యాత్మిక, దైవ చింతన ఏర్పడుతుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. శుక్రవారం నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి శివారులో కబీర్ సేన అధ్యక్షుడు, ఎంపీటీసీ సంధ్యారాణీచత్రునాయక్ ఆధ్వర్యంలో సద్గురు సేవా ఆశ్రమంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న భక్తి కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హిమాలయాల నుంచి వచ్చిన సద్గురు కృష్ణానందాజీ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో భక్తి సేవలు పెంపొందించడానికి ఆశ్రమాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ప్రతి ఒక్కరూ చెడు మార్గాలను వీడి దైవ మార్గంలో నడాలని సూచించారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, కబీర్ సేన సంఘం కార్యదర్శి వెంకటేశంగుప్తా, సభ్యులు వగ్యానాయక్, శ్రీనివాస్, జానకీరామ్, బిక్కు, తుకారాం పాల్గొన్నారు.

సర్పంచ్‌కు మాతృవియోగం

అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట, జనవరి 26 : మండలంలోని ఉసిరికపల్లి సర్పంచ్ పోతరాజు బాబూరావు తల్లి లలిత శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి అంత్యక్రియలకు హాజరై బాబూరావును పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ మహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, ఎంపీటీసీ మర్రి సత్తిరెడ్డి, నాయకులు తూము కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్, గొర్రె వెంకట్‌రెడ్డి, యాదాగౌడ్, చింత స్వామి, మర్రి మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఉన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్

టీఎన్జీవో భవన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న జిల్లా అధ్యక్షుడు నరేందర్

మెదక్, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా టీఎన్జీవో కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లా కార్యవర్గ సభ్యులు లీలా, విష్ణువర్ధన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాసరావు, డీఈ శివ నాగరాజు, ఇంజినీర్లు శ్రీహరిగౌడ్, విక్రమ్, విజయ్ పాల్గొన్నారు.

కేసీఆర్ కాలనీలో కాంగ్రెస్ నాయకుల పర్యటన

రామాయంపేట, జనవరి 26 : పట్టణంలోని కేసీఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆదేశాలతో పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి తన అనుచరులతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ, తాగునీరు, లైటింగ్, కాలనీకి రోడ్డు సౌకర్యం లేదని ప్రజలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీలో పర్యటించినవారిలో కాంగ్రెస్ నాయకులు ఎనిశెట్టి అశోక్, దామోదర్‌చారి, చాకలి వెంకటి, శంకరయ్య, రవి, చాంద్‌పాషా, బాబూమియా, కట్ట ప్రభాకర్, ఎల్లాగౌడ్, బాలమణి, యాదగిరి, ఇమ్రాన్, నగేశ్, శ్రీనివాస్, రమేశ్, పోచయ్య, బైరం కుమార్ ఉన్నారు.

'మాతా శిశు సంరక్షణ'లో లీగల్ ఎయిడ్ క్లినిక్

లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు సముదాయంలో జాతీయ పతాకాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద ఆవిష్కరించారు. అనంతరం మెదక్ పట్టణంలోని మాతాశిశు సంరక్షణ దవాఖానలో లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద మాట్లాడుతూ....లీగల్ సర్వీసెస్ కేంద్రం నాలుగు విభాగాలుగా పనిచేస్తుందని తెలిపారు. ప్యానెల్ అడ్వకేట్, పారా లీగల్ వలంటీర్, సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, ఫైనాన్స్ కేసులు, ప్రైవేట్ కేసులు, కుటుంబ తగదాలు, ఆస్తి తగాదాలకు సంబంధించి ఉచిత న్యాయం చేయడానికి లీగల్ ఎయిడ్ క్లినిక్ పని చేస్తుందని తెలిపారు. లాయర్లు, కోర్టులు చుట్టూ తిరగడానికి భయపడకుండా ప్రతి ఒక్కరికీ న్యాయ సాయం అం దించడానికి లీగల్ ఎయిడ్ క్లినిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉచిత న్యాయసాయం ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి జితేందర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి రీటాలాల్‌చంద్, స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ కల్పన, గల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రజీమున్నిసా బేగం, ప్యానల్ అడ్వకేట్లు కరు ణాకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం.. నిందితుడి రిమాండ్

మెదక్, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రం మెదక్‌లోని రాంనగర్‌లో గురువారం ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు నిర్వహించి, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మెదక్ పట్టణానికి చెందిన ఎండీ పాషాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎక్సైజ్ ఈఎస్ రజాక్ తెలిపారు. ఎండీ పాషా వద్ద 150 గ్రాముల ఎండు గంజాయి, 3 గంజాయి మొక్కలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి రవాణాతోపాటు విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు చెప్పాలని ప్రజలకు సూచించారు. ఎక్సైజ్‌శాఖ హెచ్‌సీలు చంద్రయ్య, ఎల్లయ్య, ఈసీలు రాజు, నరేశ్, హరీశ్, నవీన్, రవి పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాన్ని కాపాడిన ఏఎస్సై

మెదక్ అర్బన్, జనవరి 26 : సీపీఆర్ చేసి ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన ఘటన శుక్రవారం హవేళీఘనపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హవేళీఘనపూర్ మం డలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన చింతామని భూదమ్మ భావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఏఎస్సై రాజు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. ఆదే సమయంలో మృతురాలి కొడుకు భైరయ్య ఆకస్మికంగా గుండెపోటుకు గురై కుప్పకూలాడు. గమనించిన ఏఎస్సై రాజు సమయస్ఫూర్తితో సీపీఆర్ చేసి భైరయ్య ప్రాణాన్ని నిలబెట్టారు. అనంతరం భైరయ్యను మెరుగైన చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు. రాజును ఎస్పీ బాలస్వామి అభినందించారు.

వ్యక్తి ఆత్మహత్య

వెల్దుర్తి, జనవరి 26 : మద్యానికి బానిసైన వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెల్దుర్తి పంచాయతీ ఎలుకపల్లి గ్రా మంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై మధుసూదన్‌గౌడ్ తెలిపిన వివరాలు.. ఎలుకపల్లికి చెందిన కానికె వెంకటేశ్ (45) భార్య దుర్గమ్మ, కుమారులు శంకర్, హరీశ్ బంధువుల ఊరికి వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న వెంకటేశ్ గురువారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం చుట్టుపక్కల వారు గమనించిన సమాచారం ఇచ్చారు. కుమారుడు శంకర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

ట్రాక్టర్, బైక్ ఢీ.. వ్యక్తికి తీవ్రగాయాలు

రేగోడ్, జనవరి 26 : బైక్, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన రేగోడ్‌లో చోటుచేసుకుంది. ఎస్సై రాజయ్య తెలిపిన వివరాలు.. ఇటిక్యాల (ఆర్) గ్రామానికి చెందిన వీరప్ప వద్ద జేసీబీ డ్రైవర్‌గా బీహార్ రాష్ట్రానికి చెందిన శివం కుమార్(24) పని చేస్తున్నాడు. శుక్రవారం శివం కుమార్ బైక్‌పై పోచారం నుంచి రేగోడ్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో రేగోడ్‌లోని పాపయ్య దాబా వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టడంతో శివం కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. జేసీబీ యజమాని వీరప్ప ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజయ్య వివరించారు.